## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్

**ఉప్పల్, ఏప్రిల్ 7:** చిల్కానగర్ డివిజన్‌లోని ఆర్యసమాజ్, తపస్య ఫౌండేషన్ ఉప్పల్ ఆచార్య వేదసింధు ఆధ్వర్యంలో పిస్తా హౌస్ చౌరస్తాలో సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సోమవారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముది రాజ్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ రెడ్డి,జగన్, మహ మూద్, వేణుగోపాల్ రెడ్డి, బాలు, శ్యామ్ తపస్య ఫౌండేషన్ సభ్యు లు మహేందర్, నరసయ్య, సత్యవతి, ఉన్నారు.

## యువత ఉన్నత స్థానాలకు ఎదగాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ పరశురాం, సుదర్శన్ రెడ్డి, పావని

**ఘట్ కేసర్, ఏప్రిల్ 7:** యువత సన్మార్గంలో నడుస్తూ పట్టుదల, కృషితో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ పరు శురాం అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాదారం గ్రామంలో జరిగిన మాదారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడల ముగింపు కార్య క్రమంలో మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్‌లతో కలిసి క్రికెట్ క్రీడల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**బోడుప్పల్, ఏప్రిల్ 7:** బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి మండల సీపీఐ కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. ఈ మేరకు సోమ వారం కమిషనర్ ఏ శైలజకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ నిధులకు భారీగా గండికొ డుతూ చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉదాసీ నంగా వ్యవహరిస్తున్నారని, పరోక్షంగా సహకరిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఫిర్యాదు చేసిన వార్డులో ఏఐటీసీ మండల కార్యదర్శి దండు రమేశ్, నాయకులు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



ఉప్పల్ డీసీకి వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 7:** ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజ యేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరే ట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు 82 వినతులను స్వీకరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్ష ణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, లా- ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

**కాప్రా:** సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించినప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు అందాయి. కాప్రా సర్వేనెంబర్ 578లో కల్వర్టుపై ఆర్‌సీసీ బాక్స్ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగానికి బండారు రవికుమార్ ఫిర్యాదు చేశారు. ప్రధమపురి కాలనీ కాప్రాలో అనుమతి లేకుండా కారు మెకానిక్ వర్క్ షాప్‌షెడ్, సౌత్‌కమలనగర్‌లో అనుమతి లేకుం డా పలు నిర్మాణాలు చేపడుతున్నారని, వీటిపై వెంట నే చర్యలు తీసుకోవాలని స్థానికులు టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిగూడ సమీపం లోని ఎన్నారై కాలనీ వీధుల్లో స్వీపింగ్ పనులు చేప ట్టడం లేదని, దీనిపై శానిటేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశించారు.

**మల్లాపూర్:** మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధి లోని పలు కాలనీల్లో తాగునీరు సరఫరా సమస్యలపై ప్రజా వాణిలో భాగంగా జలమండలి జీఎం సంతో శ్‌కు సోమవారం కార్పొరేటర్ ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు. మంగాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం, రాజీవ్‌నగర్, కృష్ణానగర్ రోడ్ నం.1,7 డ్రైనేజీ, ఇంద్రనగర్ ఫేజ్-1 గాంధీ విగ్రహం వెనకాల, వేసవి కాల దృష్ట్యా మెరుగైన తాగునీటి సరఫరా కోసం మరికొన్ని జంక్షన్ల ఏర్పాటు, కాలనీలలో తాగునీటిస రఫరా, డ్రైనేజీ సమస్యలపై వినతి పత్రంలో పేర్కొ న్నారు. మల్కాజిగిరి జలమండలి అధికారులు మె యింటెనెన్స్ చేయకపోవడం వల్ల రాఘవేంద్ర నగర్, జవహర్‌నగర్ డ్రైనేజీ పైప్ లైన్ ఓవర్ ఫ్లో కావడంతో హెచ్‌బీకాలనీ ఫేజ్-1, వెంకటేశ్వరనగర్ కాలనీ రోడ్లపై చేరి కాలనీవాసులు ఇబ్బందులకు గురి అవుతున్నా రని అలాగే హెచ్‌బీ కాలనీ ఫేజ్-2 మురు గు నీటితో కలుషితంగా వస్తున్నాయని, ఈ సమస్యలపై తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీ ఎం సతీశ్, ఏఈ వేణుగోపాల్, హెచ్‌బీ కాలనీ ఫేజ్- 1, ఫేజ్-2 కాలనీల అధ్యక్షులు శివరాం ప్రసాద్ వెంక టాచారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తది తరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్:** ఉప్పల్ బీరప్ప గడ్డ ఫేస్ టూ కాల నీలో శ్రీనగర్‌కాలనీ మీదుగా వెళుతున్న ఓపెన్ నాలా పూడుకుపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతు న్నాయని కాలనీవాసులు సోమవారం ఉప్పల్ డీసీ ఆంజనేయులుకు వినతి పత్రం సమర్పించారు. మురు గునీరు పొంగడం వల్ల రోడంత మురుగునీరు పారు తుందని తక్షణమే బాగు చేయాలని కాలనీవాసులు డీసీని కోరారు. ఓపెన్ నాలా లైన్‌ను పునరుద్ధరించా లని వారు డీసీని కోరారు. సమస్యను పరిష్కరిస్తారని డీసీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రము ఖ కవి కాలనీ వాసి సుద్దాల అశోక్ తేజ, కాలనీ అధ్య క్షుడు జీ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ నిర్మాణంతో వరద నివారణ: ఎమ్మెల్యే



మౌలాలి డివిజన్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ సునీత యాదవ్

**మల్కాజిగిరి, ఏప్రిల్ 7:** బాక్స్‌డ్రైన్ నిర్మా ణాలతో వరద ముప్పును శాశ్వతంగా నివారి స్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మౌలాలి డివిజన్ లోని ఆర్టీసీ కాలనీలో రూ. 1.70 కోట్లతో ఎస్ఎండీపీ బాక్స్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ సునీత యాదవ్‌తో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మురుగునీటి పారుదల సరిగా లేకపోవడం వల్ల వర్షాలు వచ్చిన ప్రతి సారి కాలనీలో ముంపునకు గురవుతున్నా యన్నారు. అధికారులతో సర్వే చేయించా మని, నివేదికలను ప్రభుత్వానికి అందజేశా మని అన్నారు. బాక్స్‌డ్రైన్ నిర్మాణం కోసం ప్రభుత్వంనిధులు మంజూరు చేసిందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను అధికారులు పరి శీలిస్తారని అన్నారు. నిర్మాణ పను లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎండీపీ ఈఈ మా ధవి, డీఈ సందీప్, ఏఈ వశిష్ఠ, ఏఈ మధురిమ నా యకులు అమీనుద్దిన్, సత్తయ్య, భాగ్యానంద్ రావు, ఉస్మాన్, సంతోశ్‌నాయుడు, వంశీ, హబీబుద్దీన్, ఇబ్రహీం, జానకిరామ్, సం తోశ్‌గుప్త, నవాబ్,రాజు ఉన్నారు.

## చెరువు నీటి వృథా అడ్డు కట్టకు చర్యలు



.మేడ్చల్ పెద్ద చెరువు తూము నుంచి నీరు వృథాగా పోకుండా తూములకు లాక్ వేస్తున్న సిబ్బంది

**మేడ్చల్, ఏప్రిల్ 7 :** మేడ్చల్ పెద్ద చెరువు తూము నుంచి నీరు వృథాగా పోకుండా ఇరిగే షన్ అధికారులు చర్యలు తీసుకున్నారు. నిండు కుండలా ఉన్న చెరువు నుంచి నీరు వృథాగా పోతున్న విషయంపై స్థానికులు ఆందోళన వ్యక్తం అయింది. చెరువు తూమును తెరవడం ద్వారా పెద్ద ఎత్తున నీళ్లు కిందికి వృథాగా పోయి ప్రైవేట్ వెంచర్ల ప్లాట్ లలోకి చేరడంపై స్థాని కులు భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు ఒట్టిపోతా యని, వెంటనే నీటి వృథాకు అడ్డకట్ట వేయా లని కోరారు. ఈ విష యంపై ఇరిగేషన్ అధికా రులు నిర్లక్ష్యం వహించ డాన్ని నమస్తే తెలంగాణ వెలుగులోకి తీసుకువచ్చింది. చెరువు నీటి వృథాపై ఇరిగేషన్ అధికారులు సోమవారం స్పందించారు. తూములకు లాక్ వేసి, నేటి వృథాకు అడ్డుకట్ట వేశారు.

## పేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యం



విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న సుందర్ రావు తదితరులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 7:** నిరుపేదలతో పాటు పేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యంగా తమ సంస్థ నిరంతరం కృషి చేస్తున్నట్లు సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వై.సుందర్ రావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని సన్‌రైజ్ చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మక్త అనంతరం గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. అందులో లో 14 మంది విద్యార్థులకు కంటిచూపు లోపం ఉన్నట్లు తెలు సుకొని వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జంపాల రమేశ్, రాజు, రామయ్య, మల్లయ్య, కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మే 13న పాలీసెట్

**మేడ్చల్, ఏప్రిల్ 7:** మే 13న పా లీసెట్ నిర్వహించనున్నట్లు మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అరుంధతి ఒక ప్రకట నలో తెలి పారు. ఎస్సీ,ఎస్టీలకు ప్రవేశ పరీక్ష రుసుం రూ 250కాగా, ఇతరులు రూ. 250 చెల్లించాల్సి ఉంటుంద న్నారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల19 చివరి తేదీ అని తెలిపారు. పదో తరగతి పరీక్ష రాసిన వారు కూడా ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవ చ్చని ఆమె సూచించారు.

## చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

**పీర్జాదిగూడ ఏప్రిల్ 7:** ప్రేమించిన అమ్మా యితో పెళ్లి కాలేదని ఓ యువకుడు పెట్రో ల్‌తో నిప్పంటించుకుని ఆత్మ హత్యాయత్నా నికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు ఈ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది స్థానికుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్‌కు చెందిన సాయి మేడిపల్లిలో ఉంటున్న ఓ యువతితో ప్రేమలో పడ్డాడు. ఈ క్రమంలో ఇరువురు పెద్దల మధ్య గొడవలు రావడంతో పెళ్లి కాలే దని తీవ్ర మనస్తాపానికి గురై ఈనెల 3న మేడిపల్లిలో ఉంటున్న యువత బంధువుల ఇంటి ముందు పెట్రోల్ పోసుకొని నిప్పం టించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డా డు. తీవ్ర గాయాలైన బాధితుడిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమ వారం మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

**పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో..**

**పోచారం:** బైక్ పార్కింగ్ విషయంలో జరిగిన ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాల య్యాయి. అనంతరం చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన పోచారం పోలీ స్టేషన్‌ప రిధిలోని వెంకటాపురం డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలో ఈనెల 1న జరి గింది. పోచారం సీఐ రాజు వర్మ కథనం ప్రకారం.. వెంకటాపురం డబుల్ బెడ్‌రూం కాలనీలో నివాసం ఉండే నీవన్,నీలావెంక టేశ్,పున్నమ్మ మధ్య బైక్ పార్కింగ్ విష యంలో గొడవ జరుగగ అక్కడే ఉన్న ఎస్. శంకర్ తలపై రాయితో కొట్టడంతో తీవ్ర గాచయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 5న మృతి చెందాడు.కేసు నమోదు చేసి ఈ సంఘటనతో నిందితు లుగా గుర్తించిన ఎన్.వెంకటేశ్,ఎన్.పున్నమ్మ లను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఓయూ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ సతీష్ కుమార్

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం హెడ్ గా ప్రొఫెసర్ పి సతీష్ కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు ఆయన హెడ్ గా సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయనను విద్యార్థులు కలిసి పుష్ప గుచ్ఛం తో స్వాగతం తెలిపి శాలువాతో సత్కరించారు. . ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకుడు తోట శ్రీనివాస్, పరిశోధక విద్యా ర్థులు రవీందర్, వినోద,భాగ్య పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ నరసింహయాదవ్

బాలానగర్ : ప్రజా సంక్షేమమే ధ్యే యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం అస్మాత్‌పేట నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో కమ్యూ నిటీహాల్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ నర సింహయాదవ్ దంపతులు హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో భూమి పూజ చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేప డుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్రే జంగయ్య, మన్నే ఉదయ్‌కు మార్, గడ్డం నర్సింగ్‌రావు, లలిత, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, రాజు గౌడ్, వెంకటేశ్, నగేశ్, బాలరాజు, మక్కల సత్యనారాయణ, గణేశ్ పాల్గొన్నారు.



## వైద్య శిబిరానికి విశేష స్పందన

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 7: కూకట్‌పల్లి రాందేవ్ రావ్ వైద్యశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చిందని వైద్యశాల సీఈవో ఎన్.యోబు తెలి పారు. సోమవారం తల్లిపిల్లల ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యశాల యాజమాన్యం విక్రం దేవ్‌రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు, మెడికల్ డైరెక్టర్ కమలాకర్, సీఈవో ఎన్.యోబు ప్రారంభించారు.

వైద్యశాల డాక్టర్లు ఛాయాదేవి, భవాని దివ్యల ఆధ్వర్యంలో వందమందికి పైగా ఉచి తంగా పరీక్షలు చేశారు. ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా జీవించా లన్నారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

## నేడు ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

బాలానగర్, ఏప్రిల్ 7 : బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులల్లో పట్టుబడిన పలు వాహనాలకు మంగళవారం ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు బాలన గర్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ వేణు కుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు రూ.2 వేలు డీడీతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుక వచ్చి వేలంపా టలో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన సూచించారు. మరింత సమాచారం కోసం 87126 58739, 94 92460840 నంబ ర్లలో సంప్రదించాలని సూచించారు.

## కనుల పండుగ శ్రీరామ పట్టాభిషేకం



అల్లాపూర్ : శ్రీరామనవమి వేడు కలను పురస్కరించు కొని మోతీనగర్ పరిధి కబీర్‌నగర్ లోని శ్రీ శివ రామాంజనేయ ఆల యంలో సోమ వారం శ్రీరామ పట్టాభిషేకం కనుల పండుగ జరిగింది. ప్రధానార్చకులు శ్రీనాథ్ శర్మ ఆధ్వర్యంలో 108 కలశారాధన చేసి, సప్త ఋషులను ఆహ్వానించి పట్టాభి షేకం వైభవంగా నిర్వహించారు. అనం తరం సర్వాభరణ మూర్తిగా ప్రత్యక్షమైన స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.

# అలరించిన లవకుశ నాటకం



నాటిక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులతో ఆలయ కమిటీ ప్రతినిధి, బీఆర్ఎస్ నాయకుడు సురభి రమేశ్‌రావు

మియాపూర్, ఏప్రిల్ 7:శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయిన గర్ సాయిబాబా ఆలయంలో లవకుశ పౌరాణిక నాటక ప్రదర్శనను సోమవారం చేపట్టారు. 50 మంది కళాకా రులు నాటక ప్రదర్శనలో పాల్గొన్నారు ఆలయ కమిటీ ప్రతినిధి, బీఆర్ఎస్ నాయకుడు సురభి రమేశ్‌రావు కళాకా రులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. మరుగున పడు తున్న పౌరాణిక కళలను సంరక్షించుకోవాలి బాధ్యత అంద రిపై ఉన్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కపిల్‌రాజ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ



పహాడీషరీఫ్, ఏప్రిల్ 7: కేంద్రం ముస్లిం వ్యతిరేక విధా నాలను అవలంభిస్తూ వక్ఫ్ భూములను అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నిస్తుందని పలువురు ముస్లిం మతపె ద్దలు ఆరోపించారు. సోమవారం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాహీన్ నగర్ లో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ కేంద్రం వక్ఫ్ ఆస్తులపై దాడి చేస్తూ ముస్లింలను భయభ్రాం తులకు గురి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ముస్లింలను ఏకమై ఈ బిల్లుకు వ్యతి రేకంగా తమ స్వరం వినిపించాలని కోరారు.

ఏప్రిల్ 13న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపడుతామని తెలిపారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పలు చోట్ల సీసీ రోడ్లు ప్రారంభం

చంపాపేట/వనస్థలిపురం: సంక్షేమమే ప్రభుత్వ లక్ష్య మని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం ఎల్బీన గర్ నియోజకవర్గం పరిధి కొత్తపేట, మన్సూరాబాద్, లింగో జిగూడ, వనస్థలిపురం, హస్తినాపురం డివిజన్ల పరిధిలలోనీ పలు కాలనీలలో, బస్తీలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ కార్యక్రమాల్లో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు లింగోజిగూడ డివిజన్ లోని సీఎం రోడ్డు పక్కనున్న గౌతమ్ నగర్ లో ఇటీవల రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, స్థానిక కార్పొ రేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ పలు విభాగాల అధి కారులతో కలిసి ప్రారంభించారు. వనస్థలిపురం, హస్తినా పురం డివిజన్‌లో రూ. 30 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు.

**మన్సూరాబాద్:** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరా బాద్ డివిజన్ పరిధి వివేకానందనగర్ కాలనీ సహారాస్టేట్స్ మొదటి గేటు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సోమ వారం సాయంత్రం జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు హాజరై ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి హయత్‌నగర సర్కిల్-3 పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్, హయత్‌న గర్ డివిజన్, నాగోల్ డివిజన్, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరి ధిలోని పలు కాలనీల్లో రూ. 21.17 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## వక్ఫ్ బోర్డు ఆంక్షలు ఎత్తి వేయాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిపాల్ రెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 7:** హెచ్‌ఎండీఏ లేఅవుట్ వెంచర్‌లో వక్ఫ్ బోర్డు ఆంక్షలు ఎత్తివేసి ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్, సబ్ రిజిస్ట్రార్‌కు కొమ్మిడి స్థానికులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు సోమవారం వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని పటేల్ నగర్, ప్రైమ్ ల్యాండ్, ఏవీకన్ స్ట్రక్షన్ ల లోని హెచ్‌ఎం డీఏ వెంచర్‌లో పేద,మధ్య తరగతులకు చెందిన కుటుంబాలు కష్టపడి కొనుక్కొన్న భూముల్లో వక్ఫ్ బోర్డు పేరుతో నిర్మాణ అనుమతులు ఇవ్వకుండా ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. వెంటనే ఆంక్షలు తొలగించి అనుమతులు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీల నాయకులు మహి ళలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**శామీర్‌పేట, ఏప్రిల్ 7 :** రాజీవ్ యువ వికాసం పథకానికి ఈనెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని తూంకుంట మున్సి పల్ కమిషనర్ వెంకటగోపాల్ కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యుఎస్ కమ్యూనిటీలకు చెందిన యువ తకు ఆర్థిక సహాయం అందించడం ఆర్థిక స్వావలంబన, వ్యవ స్థాపక సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పథ కాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సహాయ కేంద్రా ల్లో సమర్పించాలని కోరారు.

## ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డు ప్రారంభం



కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్‌కుమార్ ప్రారం భించారు. కార్యక్రమంలో కురుమయ్యగారి కొండలరావు, గొట్టిముక్కల వెంగళరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారా యణ, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.